# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 తేది. 8.9.2014

భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరగడం, పలు ప్రాంతాలు జల మయం కావడంతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సోమవారం సాయంత్రం పరిస్థితిని సమీక్షించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ఇలంబర్తితో ఫోన్‌లో మాట్లాడి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భద్రాచలం డివిజన్‌లో ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిన ఏడు మండలాలు ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఏర్పడటం పట్ల ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఏడు మండలాలు ఆంధ్రాలో కలిసినప్పటికి మానవతా దృక్పథంతో ఖమ్మం జిల్లా అధికారులు సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. భద్రాచలం వద్ద నీటి ఉధృతిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా వుండాలని చెప్పారు. ఇప్పటికే జలమయమయిన గ్రామాలు, నీట మునిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చేయూతనందించాలని, ప్రజలకు ముందస్తు సూచనలు చేసి అప్రమత్తం చేయాలని కోరారు. ఖమ్మం తో పాటు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో గోదావరి ఉధృతిని గురించి ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మతో కూడా మాట్లాడారు. ఆయా జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా వుండాలని సూచించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం